





తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM









: fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

07-06-2025 శనివారం


## తెలంగాణ లో ధ్రువపత్రాల పరిశీలన




తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్3 అభ్యర్థులకు శుభవార్త చెప్పింది. ధ్రువపత్రాల పరిశీలనకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేసింది. టీజీపీఎస్సీ ప్రకారం, సర్టిఫికెట్ల పరిశీలన జూన్ 18 నుంచి ప్రారంభం. ఇది జూలై 8 వరకు కొనసాగుతుంది. అభ్యర్థులు ఈ గడువులో తప్పక హాజరుకావాలి. ధ్రువపత్రాల పరిశీలన నాంపల్లిలో జరుగుతుంది. పబ్లిక్ గార్డెన్స్‌లోని సురవరం ప్రతాప్ రెడ్డి యూనివర్సిటీలో ఈ ప్రక్రియ జరుగుతుంది. ప్రతి రోజూ రెండు సెషన్లలో సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుంది. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు మొదటి సెషన్. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5.30 వరకు రెండో సెషన్. తప్పనిసరిగా తీసుకురావలసిన పత్రాలు టీజీపీఎస్సీ అభ్యర్థులకు అవసరమైన సర్టిఫికెట్ల జాబితాను విడుదల చేసింది. అధికారిక వెబ్‌సైట్‌లో అభ్యర్థుల వివరాలు అందుబాటులో ఉన్నాయి. అభ్యర్థులు ఒరిజినల్ పత్రాలతో పాటు ఒక సెట్ సెల్ఫ్ అటెస్టెడ్ కాపీలు తీసుకురావాలి. ఇవి తప్పనిసరిగా ఉండాలి అని టీజీపీఎస్సీ తెలిపింది. హాల్ టికెట్ నంబర్ల జాబితా కూడా విడుదల ధ్రువపత్రాల పరిశీలనకు ఎంపికైన అభ్యర్థుల హాల్ టికెట్ నంబర్లు వెబ్‌సైట్‌లో ఉన్నాయి. అభ్యర్థులు తమ నంబర్‌ను ముందుగా తెలుసుకోవాలి. అభ్యర్థులు అన్ని అవసరమైన పత్రాలు తీసుకురావాలి. సమయానికి వెరిఫికేషన్ కేంద్రానికి హాజరు కావాలి. సూచనలు పాటించకపోతే అనర్హత విధించవచ్చు.

## నార్వే చెస్ 2025 : ఆఖరి క్షణాల్లో సమయం
## ఒత్తిడితో గుకేశ్ తీవ్ర తప్పిదం


టోర్నమెంట్ ఉత్కంఠభరితంగా ముగిసింది. భారత యువ గ్రాండ్‌మాస్టర్ గుకేశ్ దొమ్మరాజు చివరి క్షణాల్లో ఓడిపోవడంతో, మాగ్నస్ కార్ల్సన్ మరోసారి విజేతగా నిలిచాడు. పదో రౌండ్‌కి ముందు కార్ల్సన్‌కు కేవలం అర పాయింట్ ఆధిక్యం మాత్రమే ఉంది. ఒకవైపు గుకేశ్, మరోవైపు ప్రపంచ నంబర్ వన్ కార్ల్సన్ మధ్య పోటీ నాటకీయంగా సాగింది. తొమ్మిదో రౌండ్‌లో గుకేశ్ వెయ్‌యిపై విజయం సాధించగా, కార్ల్సన్ కరువానాను ఓడించాడు. ఫైనల్ రౌండ్‌లో గుకేశ్‌కు కనీసం డ్రా అవసరం. కానీ, అమెరికా గ్రాండ్‌మాస్టర్ ఫాబియానో కరువానాతో తలపడిన గేమ్ చివర్లో గుకేశ్ ఒత్తిడిలో భారీ తప్పిదం చేశాడు. టైమ్ ప్రెషర్‌లో ఒక నైట్ ఫోర్క్‌కు చిక్కి, గేమ్‌ను కోల్పోయాడు. ఒక తప్పిదం.. టోర్నీ ఆశలు ఛేదం గేమ్ అనంతరం గుకేశ్ ఆవేదనకు లోనయ్యాడు. ఒక్క తప్పిదంతో టైటిల్ దూరమవడం ఆయనను తీవ్రంగా బాధించింది. గేమ్ చివర్లో మిగిలిన కొన్ని సెకన్ల వ్యవధిలో తీసుకున్న ఆ నిర్ణయం అతనికి చుక్కలు చూపించింది. ఫైనల్ రౌండ్‌కు ముందు కార్ల్సన్ మాట్లాడుతూ గుకేశ్‌తో జరిగిన గేమ్‌లో ఓటమిపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఆ గేమ్ వల్ల నా టోర్నమెంట్ కలలు భగ్నమయ్యాయి" అని అన్నాడు. అయినప్పటికీ, చివరికి టైటిల్‌ను అతనే దక్కించుకోవడం గమనార్హం. చెస్ ప్రపంచంలో భారత్‌కు గర్వకారణమైన గుకేశ్ గేమ్ ఓడిపోయినా, గుకేశ్ ప్రదర్శన అభినందనీయమైనది. అతడి ఆట శైలి, నైపుణ్యం ప్రపంచ చెస్ అభిమానులను ఆకట్టుకున్నాయి. ఇదే స్ఫూర్తితో గుకేశ్ మరింత బలంగా తిరిగి రావాలని భారత చెస్ ప్రేమికులు కోరుకుంటున్నారు.




## అమరావతిలో గూగుల్ ప్రాజెక్టుకు ఉన్నతస్థాయి చర్చలు

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో విశ్వవ్యాప్త టెక్నాలజీ దిగ్గజం గూగుల్ తన కార్యకలాపాలను ప్రారంభించేందుకు ఆసక్తిని చూపిస్తున్నట్లు ఇటీవల విశ్వసనీయ వర్గాల ద్వారా వెలుగులోకి వచ్చిన సమాచారం రాష్ట్రానికి అభివృద్ధి సంకేతంగా మారుతోంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో గూగుల్ ప్రతినిధులు పలుమార్లు సమావేశమై ఉన్నత స్థాయి చర్చలు జరిపినట్టు తెలుస్తోంది. ఇది ఏపీ పాలకులకు గర్వకారణమే కాక, రాజధాని ప్రాంత అభివృద్ధికి బలమైన మద్దతుగా నిలిచే అవకాశం ఉంది. అమరావతిని ఎందుకు ఎంచుకుంటోంది గూగుల్? గూగుల్ సంస్థ చేపట్టబోయే ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు అమరావతిని వేదికగా చేసుకోవాలని ఎందుకు యోచిస్తోందన్నది గమనించ వలసిన విషయం. కొన్ని ప్రధాన కారణాలు ఇవే తిశి దిళిదీతి చురుకైన సమన్వయం గూగుల్ ప్రతినిధుల బృందం, ఏపీ సీఆర్డీఏ అధికారులతో కలిసి శుక్రవారం రాజధాని ప్రాంతంలో పర్యటించింది. తుళ్లూరు మండలంలోని అనంతవరం, నెక్కల్లు గ్రామాల మధ్య ఉన్న ఈ 8 రహదారికి సమీపంలో ఉన్న భూములను వారు పరిశీలించారు. సర్వే నంబర్లు 10, 12, 13, 15, 16 పరిధిలోని సుమారు 143 ఎకరాల విశాలమైన భూమిని గూగుల్ ప్రాజెక్టు కోసం కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. సంకేతిక మౌలిక సదుపాయాల ప్రాధాన్యత ఇప్పటి వరకు గూగుల్ ఏపద్ధతిలో ప్రాజెక్టును అమలుచేయ బోతోందనేది అధికారికంగా వెల్లడించలేదు. అయితే, అనధికార సమాచారం ప్రకారం, గూగుల్ ప్రతినిధులు పరిశీలించిన ఈ స్థలానికి పలు అనుకూలతలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా, భవిష్యత్తులో నిర్మించ తలపెట్టిన అంతర్జాతీయ విమానాశ్రయం, ప్రధాన రైల్వేస్టేషన్ ఈ ప్రాంతానికి దగ్గరగా రానున్నాయి. ఈ రవాణా కారణంగానే గూగుల్ ప్రతినిధులు ఈ నిర్దిష్ట స్థలం వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఈ అంశాలన్నీ గూగుల్ తమ ప్రాజెక్టును ఇక్కడ స్థాపించడానికి సానుకూలంగా దోహదపడతాయని భావిస్తున్నారు. ప్రస్తుతం చర్చలు కొనసాగుతుండగా, అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది.



## ఈ నెల 19న ఏపీ క్యాబినెట్ భేటీ




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 19వ తేదీన జరగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరగనున్న ఈ క్యాబినెట్ భేటీ అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి అనేక కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. అమరావతి రాజధాని నిర్మాణం పనులు ఈ సమావేశంలో అమరావతి రాజధాని నిర్మాణం పనుల వేగవంతీకరణపై ప్రధానంగా చర్చించనున్నారు. పోలవరంబనకచర్ల అనుసంధానం ప్రాజెక్టు, ఇతర నీటిపారుదల ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష జరగనుంది. అలాగే పరిశ్రమలు మరియు ఐటీ సంస్థలకు అవసరమైన స్థలాల కేటాయింపు, పెట్టుబడుల ప్రోత్సాహంపై కూడా సమావేశంలో నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. రాష్ట్రంలో పెట్టుబడులు వచ్చేలా ఆకర్షణీయ విధానాలు రూపొందించాలన్న ఆలోచన ఉందని సమాచారం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు ఇతర ప్రజా ప్రయోజన అంశాలు కూడా ఈ సమావేశంలో చర్చకు రానున్నాయి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేసే విషయాన్ని క్యాబినెట్‌లో అంగీకరించే అవకాశం ఉంది. అన్నదాతా సుఖీభవ పథకాన్ని శిలీ కిసాన్ పథకంతో అనుసంధానించే అంశం, రైతుల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలు కూడా చర్చలోకి వచ్చే సూచనలు ఉన్నాయి. మొత్తం మీద ఈ సమావేశం ద్వారా ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరే విధంగా కొన్ని కీలక నిర్ణయాలు వెలువడే అవకాశముందని భావిస్తున్నారు.

## నీతి ఆయోగ్ అధికారులతో చంద్రబాబు భేటీ

ఇటీవలి నీతి ఆయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, 20 లక్షల మందికి వర్క్‌ఫ్రమ్ హోమ్ కల్పించేలా ముందుకెళ్లాలన్నారు చంద్రబాబు. అలాగే విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి, అల్లూరి సీతారామరాజు, మన్యం సహా ఎనిమిది జిల్లాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరిగేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. వికసిత్ భారత్2047 లక్ష్యంగా నగరాలను ఆధారంగా చేసుకుని నీతి ఆయోగ్ ఆర్థిక ప్రణాళికలు రచిస్తోంది. అందుకు ప్రాథమిక కసరత్తు ఇప్పటికే పూర్తిచేసిన నీతి ఆయోగ్ అధికారులతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 8 జిల్లాలతో పాటు విశాఖ ఎకనమిక్ రీజియన్‌ను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. అంతేకాదు విశాఖను మరో ముంబైలా తీర్చిదిద్దే విధంగా ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రత్యేక ప్రాధాన్యత ఎకనమిక్ రీజియన్‌ను అభివృద్ధి చేయడం కోసం సముద్ర తీరాన్ని సద్వినియోగం చేసుకుంటూ వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేలా పర్యావరణ అనుకూల విధానాలు రూపొందించాలని, మౌలిక వసతుల నిర్మాణానికి ప్రత్యేక నిధులను కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. విశాఖ ఎకనమిక్ రీజియన్ కు ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తూ, లాజిస్టిక్ కారిడార్లు, ఎక్స్‌ప్రెస్‌వేలు, గ్లోబల్ కనెక్టివిటీ వంటి అంశాలపై దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. సమీప జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు గోదావరి లాంటి ప్రాంతాలను పొందించాలని సూచించారు. పలు ప్రాజెక్టుల 20 లక్షల మందికి వర్క్‌ఫ్రమ్ హోమ్ కల్పించేలా ముందుకెళ్లాలన్నారు చంద్రబాబు. అలాగే విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి, అల్లూరి సీతారామరాజు, మన్యం సహా ఎనిమిది జిల్లాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరిగేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాదు పలు ప్రాజెక్టుల కోసం లక్ష ఎకరాలను గుర్తించాలన్నారు. ఇటు మూలపేట నుంచి విశాఖపట్నం, విశాఖపట్నం నుంచి కాకినాడ మధ్య బీచ్ రోడ్లు ను అభివృద్ధి చేసి జాతీయ రహదారికి అనుసంధానం చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 6 పోర్టులు, 17 వ్యవసాయ క్షేత్రాలు, 6 సర్వీస్ హబ్స్, 12 పర్యాటక హబ్స్‌ను డెవలప్ చేయాలని నిర్దేశించారు. వచ్చే 7ఏళ్లలో ఐటీ రంగంలో కనీసం 4 నుంచి 5 లక్షల ఉద్యోగాల కల్పన జరిగేలా ముందుకెళ్తామన్నారు.

## ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ డబ్బు జమ!




ఏపీ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అన్నదాత సుఖీ భవ-శిలీ కిసాన్ పథకాన్ని జూన్ 20న ప్రారంభించనుంది. కేంద్రప్రభుత్వం ద్వారా ఇచ్చే రూ.2 వేల శిలీ కిసాన్ రాశికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి తొలి విడతగా రూ.5 వేల ఆర్థిక సహాయం చేర్చనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. దీంతో ఈ నెల 20న మొత్తం రూ.7 వేల నగదు రైతుల ఖాతాల్లో జమ అయ్యే అవకాశం ఉంది. 45.71 లక్షల రైతు కుటుంబాలు అర్హులు ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా 45.71 లక్షల రైతు కుటుంబాలు అర్హులుగా గుర్తించబడ్డాయి. జూన్‌లో తొలి విడత రాయితీ ఇచ్చిన అనంతరం, రెండో విడత వీదిగిలో, మూడో విడత వచ్చే ఏడాది జనవరిలో ఇవ్వనున్నట్లు సమాచారం. అయితే, శిలీ కిసాన్ కేంద్ర సహాయం జమ తేదీలో మార్పు జరిగితే, రాష్ట్ర ప్రభుత్వం జమ చేయనున్న తేదీ కూడా అనుగుణంగా మారే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. నేరుగా బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ రైతుల హక్కులకు భరోసాగా, వ్యవసాయాన్ని పటిష్టం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ స్కీమ్‌ను అమలు చేస్తోంది. నేరుగా బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేసే విధంగా సాంకేతిక వ్యవస్థను సిద్ధం చేశారు. పథకంపై ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటున్నారు.

## రేపు ఇండియాకు ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితుడు



తెలంగాణ లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు లో ప్రధాన నిందితు డైన శీ.తీ (స్పెషల్ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కు ఎమర్జెన్సీ సర్టిఫి కెట్ జారీ అయింది. దీంతో ఆయన వన్ టైమ్ ఎంట్రీ ద్వారా అమెరికా నుంచి బయలుదేరి, రేపు అర్ధరాత్రి భారతదేశానికి చేరుకోనున్నట్లు సమా చారం. ఆయన్ని విచారిం చేందుకు ప్రత్యేక విచారణ బృందంఇప్పటికే ఏర్పాట్లను పూర్తి చేసింది. సిట్ ముందు హాజరయ్యే అవకాశం ప్రభాకర్ రావు సోమవారం నాడు సిట్ ముందు హాజరయ్యే అవకాశం ఉంది. గతంలో ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయన కీలకపాత్ర పోషించినట్లు ఆరోపణలు వచ్చాయి. దర్యాప్తు కోసం సిట్ ఇప్పటికే పలు ఆధారాలను సేకరించింది. ఈ నేపథ్యంలో ఆయన నుంచి మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశముంది. ప్రభాకర్ రావు విదేశాల్లో ఉండటంతో ఇప్పటివరకు విచారణకు హాజరుకాలేక పోయారు. ఆయన్ను విచారించేందుకు పోలీసులు ప్రత్యేకంగా జాగ్రత్తలు ఇకపోతే, సుప్రీంకోర్టు ఇప్పటికే సిట్‌కు కీలక ఆదేశాలు జారీ చేసింది. నిందితుడిని అరెస్ట్ చేయకుండా విచారించాలని స్పష్టంగా పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆయన్ను విచారించేందుకు పోలీసులు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆయన రాకతో కేసు మరింత ఉత్కంఠ భరితంగా మారనుంది.

## అయోధ్య రామ మందిరంలో బంగారంతో నిర్మాణం కొనసాగింపు




శ్రీరామ మందిరంలో 45 కిలోల బంగారం వినియోగం – విశేషాలు వెల్లడి చేసిన నృపేంద్ర మిశ్రాలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న శ్రీరామ మందిరం విశిష్టమైన దశలోకి అడుగుపెట్టింది. ఆలయ నిర్మాణంలో వాడిన విలువైన వస్తువుల వివరాలు వెలుగులోకి వస్తున్నాయి. రామ్ మందిర నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా తాజా ప్రకటన ప్రకారం, ఈ ఆలయ నిర్మాణంలో సుమారు 45 కిలోగ్రాముల స్వచ్ఛ మైన బంగారాన్ని వినియోగించారు. పన్నులు మినహాయించి ఈ బంగారం విలువ సుమారుగా రూ.50 కోట్లు ఉంటుందని ఆయన అంచనా వేశారు. ఈ బంగారాన్ని ప్రధానంగా ఆలయ తలుపులు, శ్రీరాముడి సింహాసనం, అలాగే శేషావతార ఆలయంలోని ఇతర పనుల్లో వినియోగించారని తెలిపారు. ఆలయ నిర్మాణం పూర్తి.. కానీ ఇంకా కొన్ని విభాగాల్లో పనులు కొనసాగుతున్నాయి శ్రీరామ మందిర నిర్మాణంలో ప్రధాన భాగం పూర్తయింది. అయినప్పటికీ, ఆలయ సముదాయంలోని మ్యూజియం, ఆడిటోరియం, అతిథి

>> 2

# దేశవ్యాప్తంగా బక్రీద్ వేడుకలు

దేశవ్యాప్తంగా ముస్లిం సోదరులు ఈద్ అల్ అజ్హా పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. పంజా కట్టుకున్న ముస్లింలు సంప్రదాయ దుస్తుల్లో మసీదులను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉదయం నుంచే మసీదుల్లో నమాజ్ నిర్వహించడంతో పండుగ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా ఢిల్లీ జామా మసీదులో వేలాదిమంది ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రార్థనలు అనంతరం ఒకరికొకరు ఆలింగనంతో శుభాకాంక్షలు తెలుపుకుంటూ సౌభ్రాతృభావాన్ని చాటుకున్నారు. ఇస్లామిక్ పవిత్ర గ్రంథాల్లో విశేష ప్రాధాన్యత బక్రీద్ పండుగకు ఇస్లామిక్ పవిత్ర గ్రంథాల్లో విశేష ప్రాధాన్యత ఉంది. హజరత్ ఇబ్రాహీం అల్లాహ్‌కు తన కుమారుడిని త్యాగం చేయడానికి సిద్ధపడ్డ త్యాగానికి గుర్తుగా ఈ పండుగను జరుపుకుంటారు. అల్లాహ్ ఆ త్యాగాన్ని గుర్తించి, కుమారుడి స్థానంలో గొర్రెను పంపాడన్న నమ్మకం ఉంది. ఆ విధంగా ముస్లింలు బక్రీద్ రోజున జంతువులను బలి ఇస్తారు. ఆ మాంసాన్ని కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు, పేదలతో పంచుకుంటారు. ఇది త్యాగం, సేవ, సమానత్వానికి ప్రతీకగా భావిస్తారు. రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి భద్రతల పరి రక్షణ కు ప్రత్యేక చర్యలు పండుగ నేపథ్యం లో రాష్ట్ర ప్రభుత్వాలు ముస్లింలు సంతోషంగా, ఉత్సా హంగా ఈ పండుగను జరుపు కుంటూ మాన వత్వం, శాంతి, సోదరత్వం సందేశాలను ప్రజలకు పంచు తున్నారు. ముఖ్య నేతలు దేశంలో ని ముస్లిం సోదరులకు ఈద్ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ఐక్యతకు, సహనానికి బక్రీద్ ఒక ప్రతీకగా నిలుస్తోంది. ముఖ్య నేతలు దేశంలోని ముస్లిం సోదరులకు ఈద్ శుభా కాంక్షలు తెలియజేశారు. సమాజంలో ఐక్యతకు, సహనానికి బక్రీద్ ఒక ప్రతీకగా నిలు స్తోంది. చర్యలుని ముస్లిం సోదరులకు ఈద్ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజం లో ఐక్యతకు, సహనానికి బక్రీద్ ఒక ప్రతీకగా నిలుస్తోంది. ముఖ్య నేతలు దేశంలోని ముస్లిం సోదరులకు ఈద్ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజం లో ఐక్యతకు, సహనానికి బక్రీద్ ఒక ప్రతీకగా నిలుస్తోంది.



# అయోధ్య రామ మందిరంలో బంగారంతో నిర్మాణం కొనసాగింపు

>> గృహం వంటి అనుబంధ నిర్మాణ పనులు ఇంకా కొనసాగుతున్నాయని మిశ్రా వివరించారు. ఇవన్నీ 2025 డిసెంబర్ నాటికి పూర్తవుతాయని తెలిపారు. ఆలయ మొదటి అంతస్తులో గురువారం రామ్ దర్బార్ విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం నిర్వహించడమే ఆలయ నిర్మాణంలో రెండో అతిపెద్ద మైలురాయిగా నిలిచింది. గత ఏడాది జనవరి 22న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో రామ్‌లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ జరిగిన విషయం విదితమే. భక్తుల రాక కోసం మరో కొద్ది సమయం అవసరం - ట్రస్ట్ స్పష్టత ఆలయ తొలి అంతస్తులోని రామ్ దర్బార్ దర్శనం కోసం భక్తులు కొంతకాలం వేచి ఉండాలని ఆలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. రామ్ దర్బార్ సుమారు 20 అడుగుల ఎత్తులో ఉంది. అక్కడికి చేరుకోవడానికి భక్తులు దాదాపు 40 మెట్లు ఎక్కాల్సి ఉంటుంది. పైకి వెళ్లడానికి పరిమిత ఏర్పాట్లు మాత్రమే ఉన్నాయి. వృద్ధులైన భక్తుల సౌకర్యార్థం లిఫ్ట్ నిర్మాణం జరుగుతోంది, కానీ అది పూర్తి కావడానికి సమయం పడుతుంది" అని రాయ్ వివరించారు. ప్రతికూల పరిస్థితుల కారణంగా వర్షాకాలం ముగిసిన తర్వాత ప్రజల సందర్శనకు అవకాశం కలగవచ్చని ఆయన అన్నారు. వాతావరణం అనుకూలించిన తర్వాత, బహుశా అక్టోబర్ లేదా నవంబర్‌లో ఆలయ శిఖరంపై ధ్వజా రోహణ కార్యక్రమం ఉంటుందని, అప్పటి వరకు చిన్న చిన్న పనులు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. భక్తుల ఇబ్బందులు - ఎండ వేడి కారణంగా వినయపూర్వక విమర్శలు ఇదిల ప్రస్తుతం ఆలయ ప్రాంగణంలో తీవ్ర ఎండల కారణంగా భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్తీ జిల్లాకు చెందిన రామ్‌జీ మిశ్రా అనే భక్తుడు మాట్లాడుతూ, గర్భగుడికి వెళ్లే మార్గం చాలా పొడవుగా ఉంది. నడకదారిపై వేసిన రాళ్లు ఎండకే బాగా వేడెక్కి, బొబ్బలు పుట్టేలా ఉన్నాయి" అంటూ అసహనం వ్యక్తం చేశారు. ఆయనతో పాటు వచ్చిన సుధాకర్ తివారీ మాట్లాడుతూ, దారిలో వేసిన ఎర్రటి మ్యాట్‌లు చిరిగిపోయి ప్రయాణానికి ప్రమాదకరంగా మారాయి. ఎండ తీవ్రత దృష్టిలో పెట్టుకొని మందపాటి సాక్సులు ధరించడం ఉత్తమం" అని సూచించారు. ప్రజల సందర్శన ప్రణాళికకు తుది తీర్మానం త్వరలో ప్రస్తుతం రామ్ దర్బార్ ప్రాంతం ప్రజల సందర్శనకు తెరిచి లేకపోయినా, ట్రస్ట్ త్వరలో జరగనున్న సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఆలయ అధికారులు భక్తుల అనుభవాన్ని మరింత సౌకర్యవంతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భక్తుల మౌలిక సదుపాయాలపై మరిన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు వేగవంతం చేస్తున్నట్టు సమాచారం.

# మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ కుట్ర చేసిందని

# రాహుల్ కీలక వ్యాఖ్యలు



2024లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ ఎన్నికలు సరైన ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా జరగలేదని, బీజేపీ ఐదు దశల "మ్యాచ్ ఫిక్సింగ్" ప్రణాళికతో ముందుగానే ఫలితాలను నియంత్రించిందని ఆయన ఆరోపించారు. "ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్"లో రాసిన వ్యాసంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా రాజకీయ దుమారాన్ని రేపుతున్నాయి. బీజేపీ విజయాన్ని చూసి.. ప్రశ్నించిన రాహుల్ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీలతో కూడిన మహాయుతి కూటమి మొత్తం 288 స్థానాలకు గాను 235 సీట్లు గెలుచుకుంది. ఇందులో బీజేపీ మాత్రమే 132 స్థానాలు దక్కించుకోవడం గమనార్హం. ఇది రాష్ట్ర చరిత్రలోనే బీజేపీకి అత్యుత్తమ ప్రదర్శన. మరోవైపు, కాంగ్రెస్, ఉద్ధవ్ థాక్రే నేతృత్వంలోని శివసేన, శరద్ పవార్‌కు చెందిన ఎన్సీపీ లతో కూడిన మహా వికాస్ అఘాడీ కేవలం 50 సీట్లకే పరిమితమైంది. ఐదు దశల రిగ్గింగ్ ఆరోపణలు: రాహుల్ గాంధీ తన వ్యాసంలో బీజేపీ అనుసరించిన ఐదు దశల వ్యూహాన్ని ఇలా వివరించారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తాజాగా తన వ్యాసంలో ఎన్నికల కమిషనర్ల నియామక ప్యానెల్‌ను తారుమారు చేయడం, ఓటర్ జాబితాలో దొంగ ఓట్లను చేర్చడం, ఓటింగ్ శాతాన్ని కృత్రిమంగా పెంచడం, బీజేపీకి అవసరమైన చోట్ల దొంగ ఓట్లను లక్ష్యంగా చేసుకోవడం, చివరగా సాక్ష్యాలను దాచిపెట్టడం" వంటి పద్ధతుల ద్వారా బీజేపీ ఎన్నికల్లో గెలిచిందని ఆరోపించారు. ఇది చిన్నపాటి మోసం కాదు, మన జాతీయ సంస్థలను కైవసం చేసుకుని పారిశ్రామిక స్థాయిలో చేసిన రిగ్గింగ్" అని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ వ్యవస్థలపై విశ్వాసం కోల్పోవడం ప్రమాదకరం: బీజేపీ కౌంటర్ రాహుల్ ఆరోపణలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. పార్టీ అధికార ప్రతినిధి తుహిన్ సిన్హా మాట్లాడుతూ, రాహుల్ గాంధీ ప్రజల తీర్పును కించపరుస్తున్నారు. రాహుల్ గాంధీ దేశంలోని రాజ్యాంగ సంస్థలను కించపరుస్తున్నారు. ఈ సమస్యలపై ఎన్నికల సంఘం ఇప్పటికే వివరంగా స్పందించింది" అని తెలిపారు. తమ పనితీరు స్వతంత్రంగా ఉంటుందని, రాజ్యాంగబద్ధమైన చట్టాలకు కట్టుబడి ఉంటామని ఎన్నికల సంఘం గతంలో పలుమార్లు స్పష్టం చేసింది. ఎన్నికల కమిషన్ నియామకంపై వివాదం 2023లో కేంద్ర ప్రభుత్వం ఎన్నికల కమిషనర్ల నియామక విధానాన్ని సవరించిన విషయాన్ని రాహుల్ గాంధీ మళ్ళీ ప్రస్తావించారు. ఈ చట్టం ద్వారా, కమిషనర్లను ఎంపిక చేసే కమిటీ నుండి భారత ప్రధాన న్యాయమూర్తిని తొలగించి, ఆయన స్థానంలో కేంద్ర మంత్రిని చేర్చారని, ఇది కార్యనిర్వాహక వర్గానికి అనుకూలంగా ఉందని ఆయన వాదించారు. ముఖ్యమైన సంస్థలో తటస్థ మధ్యవర్తిని ఎందుకు తొలగిస్తారని ప్రశ్నించుకుంటే సమాధానం దొరుకుతుంది," అని రాహుల్ రాశారు.

# కొత్త జంట హనీమూన్ ప్రయాణం .. ప్రమాదంలో వరుడు మృతి





మరణం ఎప్పుడెక్కడ వస్తుందో చెప్పలేం. ఇది శాశ్వత సత్యం. ముఖ్యంగా ప్రస్తుత కాలంలో రాత్రి నిద్రపోయిన మనిషి ఉదయం కన్ను తెరిస్తాడో లేదో కూడా గ్యారెంటీ లేదు. అలాంటి విషాద సంఘటనే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో చోటుచేసుకుంది. ఇలానే కొత్తగా పెళ్లైన ఓ జంట రైలులో హనుమూన్‌కు వెళుతుండగా ట్రైన్ ఆలస్యం వరుడి ప్రాణాలు బలిగొంది. దీంతో గమ్యం చేరకుండానే వారి ప్రయాణం విషాదంగా ముగిసింది. సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, వరంగల్ పట్టణానికి చెందిన రమేశ్ కుమారుడు ఉరగొండ సాయి (28) స్థానికంగా గిఫ్ట్ ఆర్టికల్స్ తయారీ సంస్థలో ఉద్యోగిగా పని చేస్తున్నాడు. అతడికి 3 నెలల క్రితం వివాహం అయింది. వివాహం అయిన తర్వాత కొత్త జంట హనీమూన్ ప్లాన్ చేసుకొని గోవా వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అందుకు రైల్వే టికెట్లు కూడా రిజర్వేషన్ చేసుకున్నారు. ఆలస్యం కావడంతో గోవా వెళ్లడానికి, శుక్రవారం ఉదయం భార్య, బావమరిది, నలుగురు స్నేహితులతో కలిసి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. అప్పటికే రైలు రైల్వేస్టేషన్‌లో 9వ నంబరు ప్లాట్ ఫాంపై ఆగి ఉంది. అందరూ వాస్కోడిగామా ఎక్స్ ప్రెస్ ఎక్కి తమ తమ సీట్లలో కూర్చోగా, రైలు బయలుదేరడానికి ఆలస్యం కావడంతో ప్లాట్ ఫాంపై ఉన్న స్టాల్‌లో వాటర్ బాటిల్ కొనేందుకు సాయి రైలు దిగాడు. ఆసుపత్రికి తరలించారు అతడు దిగి వాటర్ బాటిల్ కొంటుండగా, అంతలోనే రైలు బయలుదేరడంతో బోగీలో ఉన్న స్నేహితులు చైన్‌లాగారు. దీంతో రైలు ఆగింది. ఏం జరిగిందోనని ఆర్పీఎఫ్ పోలీసులు బోగీలోకి వెళ్లి ప్రశ్నించారు. వారంతా విషయం చెప్పారు. దీంతో సాయి స్నేహితులైన ఇద్దరు యువకులను పోలీసులు ప్లాట్ ఫాంపైకి తీసుకువచ్చారు. అప్పుడే రైలు ఎక్కిన సాయి విషయం తెలుసుకొని తిరిగి ప్లాట్‌ఫాం మీదకు చేరుకున్నాడు. అక్కడున్న పోలీసులకు ఫైన్ కడతామని, రైలు వెళ్లిపోతుందని వదిలిపెట్టమని ప్రాధేయపడ్డాడు. ఇంతలోనే రైలు బయలుదేరింది. రైలులో భార్య, బావమరిది, మరో ఇద్దరు స్నేహితులు ఉండగా, అతడు వేగంగా వెళ్లి రైలు ఎక్కేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి రైలు, ప్లాట్ ఫామ్ మధ్యలో పడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందాడు. మృతదేహాన్ని మార్చురీకి తరలించి, కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఖమ్మం కల్లూరులో ఉద్రిక్తత

## : మహిళా ఎస్ఐపై కాంగ్రెస్ నేత దాడి



ఖమ్మం జిల్లా కల్లూరులో కాంగ్రెస్ నేతలు రెచ్చిపోయారు. విధి నిర్వహణలో ఉన్న మహిళా ఎస్ఐ పై దాడి చేశారు. ఆమె ఛాతీపై చేయి వేసి పక్కకు తోసేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీంతో రంగంలోనికి దిగిన పోలీసులు.. నిందితుడిని, అతని అనుచరులను అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. నిన్న రాత్రి తల్లాడకు చెందిన కాంగ్రెస్ నేత రాయల రాము కల్లూరుఎన్ఎస్పీలోని ఓ హోటల్‌కు వచ్చాడు. మద్యం మత్తులో ఉన్న రాము.. పరోటా విషయంలో హోటల్ సిబ్బందితో వాగ్వాదం పెట్టుకున్నాడు. గొడవ ముదరడంతో రాము తన అనుచరులకు సమాచారం ఇచ్చాడు. తల్లాడ నుంచి కల్లూరుకు భారీగా చేరుకుని హల్‌చల్ చేశారు. దాడికి దిగిన నేత - శారీరక దౌర్జన్యం దీంతో హోటల్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలికి చేరుకున్న కల్లూరు ఎస్ఐ హరిత.. పరిస్థితిని అదుపులోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నించారు. కానీ వారు వినకపోవడంతో పాటు మరింత రెచ్చి పోయారు. కాంగ్రెస్ నేత రాయలు రాము సహా అతని అనుచరులు పోలీసులను దూషిస్తూ మహిళా ఎస్ఐతో వాగ్వాదానికి దిగారు. పరుష పదజాలంతో ఆమెను దూషించారు. దీంతో ఎస్ఐ హరిత.. రాముపై చేయి చేసుకున్నారు. కాంగ్రెస్ నాయకుడు రాము.. నన్నే కొడతావా అంటూ విధి నిర్వహణలో ఉన్న ఎస్ఐ హరిత పట్ల అనుచితంగా ప్రవర్తించాడు. ఆమెపై దాడి చేసే ప్రయత్నం చేశాడు. మహిళా అని కూడా చూడకుండా ఆమె భుజాన్ని బలంగా నెట్టివేశారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్త పరిస్థితి చోటుచేసుకుంది. అప్రమత్త మైన పోలీసులు రాముతో పాటు మరో ఐదుగురిని అదుపులోకి తీసుకుని పీఎస్‌కు తరలించారు. మొత్తం ఆరుగురిపై కేసు నమోదుచేశారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఘటన కేవలం ఒక మహిళా పోలీసు అధికారిపై దాడి మాత్రమే కాదు, సమాజంలో చట్టం పట్ల గౌరవం ఏ స్థాయిలో ఉందో చూపే ఉదాహరణ. అధికారులు కేసును నిష్పాక్షికంగా విచారించి ఆమెకు న్యాయం జరగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బీఆర్ఎస్ ని రాష్ట్రంలో లేకుండా చేయాలి : రేవంత్ రెడ్డి



బీఆర్ఎస్ కాదు డీఆర్ఎస్.. దెయ్యాల రాష్ట్ర సమితి: సీఎం రేవంత్ రెడ్డి సంచలన విమర్శలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలేరు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన - ప్రగతిబాట" బహిరంగ సభలో బీఆర్ఎస్ పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో పెద్ద దుమారం రేపుతున్నాయి. బీఆర్ఎస్ కాదు డీఆర్ఎస్.. అది దెయ్యాల రాష్ట్ర సమితి. పదేళ్లు దోచుకుతిన్న రాబందులు ఇప్పుడు మమ్మల్ని ప్రశ్నిస్తార!" అంటూ బీఆర్ఎస్ పార్టీ నాయకులపై తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యంగా మాజీ సీఎం కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని, ఆ ఇంటి బిడ్డనే చుట్టూ దెయ్యాలున్నాయన్నారు. కానీ ఆ దెయ్యాల నాయకుడు ఇప్పటికీ ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు. ఆ కొరివి దెయ్యాలను తెలంగాణ పొలిమేరల వరకూ తరిమికొట్టాలి," అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అలాగే, ఒక్క నోటీసు ఇచ్చామంటేనేఆయన ఆగమాగం అయిపోతున్నాడు. జవాబు చెప్పాల్సిన విషయాల్లోనూ విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారు. ముందుగా నీ బిడ్డ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పు కేసీఆర్ గారు," అంటూ ఘాటుగా స్పందించారు. వాసాలమర్రి ఘటనను గుర్తుచేస్తూ, ఆ గ్రామంలో ఇండ్లు కూలగొట్టి శ్మశానంగా మార్చారు. ఇప్పుడు మేమే అధికారంలోకి వచ్చి అక్కడ పరిస్థితులను చక్క దిద్దేందుకు కృషి చేస్తున్నాం," అన్నారు. యాదగిరిగుట్ట అభివృద్ధికి ప్రత్యేక దృష్టి - మూసీ ప్రక్షాళనపై స్పష్టత యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాం. తిరుమల తరహాలో టెంపుల్ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేసి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం. అలాగే ఆలయం ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలని యూనివర్సిటీ స్థాయికి తీసుకెళ్తాం," అని సీఎం తెలిపారు. నల్లగొండలో ప్రజల సమస్యలను ప్రస్తావిస్తూ, "మూసీ నది పునరుజ్జీవనానికి నవంబర్ 8న పాదయాత్ర చేసి, ప్రక్షాళన చేస్తానని మాట ఇచ్చాను. మోదీ గంగానదిని శుభ్రం చేయవచ్చు కానీ మేము మూసీ శుభ్రం చేయకూడదా?" అని ప్రశ్నించారు. ఎవరేమన్నా సరే మూసీ నదిని శుద్ధి చేసి తీరుతాం," అంటూ స్పష్టత ఇచ్చారు. సామాజిక సంక్షేమం, అభివృద్ధిపై ఫోకస్ ప్రజాపాలనలో మహిళలకు ప్రయోజనం కలిగించేలా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. రూ.500కి గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్లు బ్యాంకు లింకేజ్ రుణాలు ఇచ్చాం. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ఆడబిడ్డల విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నాం. కోటి ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చే ప్రయత్నం చేస్తున్నాం. అలాగే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి పంట గింజలన్నీ కొంటూ వారి సంక్షేమాన్ని చూస్తున్నాం," అని వివరించారు. బీసీ రిజర్వేషన్లపై మాట్లాడుతూ, కుల గణన ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాం. ఇది దేశానికి మార్గదర్శకంగా ఉంటుంది," అన్నారు. "యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం. నీళ్లపై ఎవరు ఏమన్నా, మేమే ఎస్ఆర్ఎస్పీ, మిడ్ మానేరు కట్టాం. నీళ్లెట్లా ఇవ్వాలో మాకు తెలియదా?" అని పునరుద్ఘాటించారు. తాను చేసిన వాగ్దా నాలను నిలబెట్టుకున్నానంటూ పడగొట్టి చూపించా. పట్టు పట్టిన.. పడగొట్టిన.. ఇవాళ మీ ముందున్నాను. నాకు ఇక ఏ కోరిక లేదు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం," అంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి తన ప్రధాన ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.


# ఏపీ డ్వాక్రా మహిళల కోసం మరో పథకం సిద్ధం



డ్వాక్రా మహిళల పిల్లల విద్యకు బాసటగా ఎన్టీఆర్ విద్యా సంకల్పం" - ఏపీ ప్రభుత్వమే ప్రత్యక్ష హామీ : కూటమి పాలనకు ఏడాది పూర్త వుతున్న వేళ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వరుస కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడిన డ్వాక్రా మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పథకాలు ప్రభుత్వ అభిమతాన్ని ప్రతి బింబిస్తున్నాయి. ఇప్పటికే సూపర్ సిక్స్" పథకాల అమలుకు రంగం సిద్ధ మవుతుండగా, ఇప్పుడు డ్వాక్రా మహిళల పిల్లల చదువులకు భరోసా ఇవ్వడమే లక్ష్యంగా మరో కొత్త పథకాన్ని తీసు కొస్తోంది ఎన్టీఆర్ విద్యా సంకల్పం"గా దీనికి నామకరణం చేయడం ద్వారా విద్యారంగానికి ఎన్టీఆర్ పేరు జోడించి ఒక రకమైన మార్గదర్శకంగా నిలిపే ప్రయత్నం చేస్తున్నారు. ఈ పథకం కింద ప్రతి సంవత్సరం రూ.200 కోట్లు ఖర్చు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. స్త్రీనిధి ద్వారా 4 వడ్డీకే రుణాలు - పిల్లల చదువుకే విని యోగించాల్సిన నిబంధన ఈ పథకం ప్రత్యేకత మంజూరు చేయనున్నారు. ప్రతి అర్హత కలిగిన డ్వాక్రా మహిళకు రూ.10,000 నుంచి రూ.1 లక్ష వరకు రుణం అందించనున్నట్టు అధికారులు ప్రకటించారు. ఈ రుణాలపై కేవలం 4 శాతం వడ్డీ మాత్రమే వసూలు చేయనున్నారు. ఈ మొత్తాన్ని పిల్లల చదువు కోసం మాత్రమే వినియోగించాల్సిందిగా స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించారు. కేజీ నుంచి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులకు ఈ పథకం వర్తించనుండగా, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, సాంకేతిక విద్యాసంస్థలు అన్నింటికీ ఈ పథకం వర్తింపజేయనున్నారు. విద్య కోసం అవసరమైన అన్ని ఖర్చులకు అవకాశం - గుణాత్మక మార్గదర్శకాలు పిల్లల విద్యా ఖర్చుల్లో భాగంగా ట్యూషన్ ఫీజు, పుస్తకాలు, యూనిఫామ్లు, ఇతర ఉపకరణాల కొనుగోలు, సాంకేతిక విద్యలో అవసరమైన ల్యాబ్ సామగ్రి వంటి వాటికి ఈ రుణాన్ని వినియోగించవచ్చు.

# కేసీఆర్ కు తలనొప్పిగా మారిన కవిత ఇష్యూ





బీఆర్ఎస్ పార్టీ మసకబారిన రాజకీయ ప్రభావం - కవిత లేఖ, కేసీఆర్ కు చిక్కిన తలనొప్పి తెలంగాణలో పదేళ్ల పాటు అధికార పగ్గాలు చేపట్టి, నిరవధికంగా తనదైన శైలిలో పాలన నడిపించిన రేదిళి, ఇప్పుడు రాజకీయంగా మసకబారిన నేతగా కనిపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి నుంచి భారత రాష్ట్ర సమితిగా మారిన పార్టీ ఇప్పుడు దెయ్యాల రాష్ట్ర సమితి"గా మారిందనే విమర్శలు ప్రత్యక్షంగా వినిపిస్తున్నాయి. పార్టీ అభివృద్ధికి కాకుండా, ఉనికి కోసం పోరాడుతున్న స్థితికి చేరడం నిజంగా కఠిన పరిణామమే. ఇటువంటి సంక్షోభ సమయాల్లో, రేదిళి తన కూతురు కవిత నుంచి ఎదుర్కొంటున్న విమర్శలు, ప్రశ్నలు, అసహన లేఖ పార్టీని పూర్తిగా షేక్ చేస్తున్నాయి. కవిత రాసిన లేఖ బీఆర్ఎస్ లో కొత్త అధ్యాయాన్ని తెరిచింది. పార్టీ తీరు పట్ల ఆమె అసహనం వ్యక్తం చేయడం, నేరుగా తన తండ్రికే అభిప్రాయ భిన్నత చూపడం, పార్టీ నిర్ణయాలపై పరోక్షంగా తిరుగుబాటు సిగ్నల్ ఇవ్వడం అనేది అత్యంత దుర్లభం. ఇదే సమయంలో, కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయి" అనే వ్యాఖ్య ఆమె రాజకీయ అసంతృప్తిని ముల్లుగా నాటింది. దీనికి ప్రతిస్పందనగా పార్టీ లోపలే విభజనలు కనిపించడం మొదలయ్యాయి. కేటీఆర్ తండ్రితో సమావేశమైన తర్వాత, కవిత వ్యాఖ్యలపై ఎవరూ స్పందించవద్దని పార్టీ నేతలకు సూచించడం ద్వారా ఆమెనుక్రమంగా ఒంటరిచేయడం మొదలుపెట్టారు. దీనితో బీఆర్ఎస్ లో అంతర్గత సంక్షోభం బయటపడింది. ప్రతిపక్షాలకు లభించిన అవకాశాలు - కాంగ్రెస్, బీజేపీ చెంత కవిత రాజకీయ వ్యూహాల ప్రభావం కవిత లేఖ, అసహనం కాంగ్రెస్, బీజేపీకి వరంగా మారింది. రేవంత్ రెడ్డి వంటి నేతలు ఆమె వ్యాఖ్యలను లెక్కలేస్తూ, కేసీఆర్ ను ప్రజల్లో మరింత నెగెటివ్‌గా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారు. బీఆర్ఎస్ అంటే దెయ్యాల రాష్ట్ర సమితి అంటూ రేవంత్ సెటైర్లు వేయడం, కవిత చేసిన వ్యాఖ్యలను దృష్టిలో పెట్టుకొని కేసీఆర్ పై "ముందు నీ బిడ్డ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పు" అని ఎదురు ప్రశ్నలు వేయడం కేసీఆర్ కి పెద్ద షాక్‌గా మారాయి. ఇప్పటికే ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూసిన కేసీఆర్, బౌన్స్ బ్యాక్ చేయలేని స్థితిలో ఉన్న తరుణంలో, తనకొడుకుకూతుళ్ల మధ్య చీలికలు రాజకీయంగా మరింత లోతుగా దిగజార్చుతున్నాయి. ఈ నేపథ్యంలో, కేసీఆర్ ముందు ఉన్న రాజకీయ ప్రయాణం మరింత గందరగోళంగా మారింది. పార్టీలో పెరుగుతున్న అసంతృప్తి, ప్రజల్లో మారుతున్న అభిప్రాయాలు, విపక్షాల అస్త్రాలుతో బీఆర్ఎస్‌లో క్రమంగా భయాం దోళనలు పెరుగుతున్నాయి. బౌన్స్ బ్యాక్ కావాలంటే మిరాకిల్ అవసరం - గులాబీ బాస్ సవాలు ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ పుంజుకోవాలంటే, కేసీఆర్ ఏదైనా మిరాకిల్ చేయాల్సిందే. మళ్లీ ప్రజల మద్దతు పొందడం, పార్టీని గాడిలో పెట్టడం అంటే, ఒక పెద్ద నాయకత్వ సామర్థ్యాన్ని నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అది సాధ్యమా అనే అనుమానం పార్టీ శ్రేణుల్లోనే ఉన్నది. కాంగ్రెస్ అధికారంలో ఉండగా, బీజేపీ తమ కదలికలతో ఆకర్షణ పొందుతుంటే, బీఆర్ఎస్ మాత్రం మూలిగే నక్కగా మారిందన్న భావన బలపడుతోంది. కవిత లేఖ ద్వారా పార్టీ అంతర్గతంగా బలహీనపడినట్లే కాకుండా, కేసీఆర్ కూడా రాజకీయంగా ఒత్తిడిలోకి వచ్చారు. ఒకవేళ ఆయన తమ మేనేజ్‌మెంట్ స్కిల్స్ ను వినియోగించుకుని సమస్యలు పరిష్కరించకపోతే, బీఆర్ఎస్ భవిష్యత్తు మరింత ప్రశ్నార్థకంగా మారే అవకాశముంది. కాగా, బౌన్స్ బ్యాక్ కోసం కేసీఆర్ తీసుకునే చర్యలు ఎలా ఉంటాయన్నది ఆసక్తికర అంశం. ఒకవేళ ఆయన తన కూతురితో బహిరంగంగా రాజీ పడితే, బలహీనపడినట్లే కాకుండా, కేసీఆర్ కూడా రాజకీయంగా ఒత్తిడిలోకి వచ్చారు. ఒకవేళ ఆయన తమ మేనేజ్‌మెంట్ స్కిల్స్ ను వినియోగించుకుని సమస్యలు పరిష్కరించకపోతే, బీఆర్ఎస్ భవిష్యత్తు మరింత ప్రశ్నార్థకంగా మారే అవకాశముంది. కాగా, బౌన్స్ బ్యాక్ కోసం కేసీఆర్ తీసుకునే చర్యలు ఎలా ఉంటాయన్నది ఆసక్తికర అంశం. ఒకవేళ ఆయన తన కూతురితో బహిరంగంగా రాజీ తన కూతురితో బహిరంగంగా రాజీ పడితే, అది పార్టీకి ఊపునిస్తుందా లేదా మరింత దెబ్బతీస్తుందా అన్నది సమయం చెబుతుంది. గులాబీ బాస్ చేతిలో ఇప్పుడు రాజకీయ మాంత్రికత ఒక్కటే ఆశ. లేకపోతే, బీఆర్ఎస్ పార్టీ చరిత్రలో మరో అధ్యాయమే ముగిసినట్టే.

# మచిలీపట్నం బీచ్ ఫెస్టివల్.. ఆకట్టుకుంటున్న పోటీలు



కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని మసులా బీచ్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న బీచ్ ఫెస్టివల్ సందడి చేస్తోంది. ఈ ఫెస్టివల్‌లో భాగంగా వివిధ రకాల క్రీడా పోటీలు, సాహస విన్యాసాలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా సీకయాకింగ్, బీచ్ కబడ్డీ, జెట్ స్కీ, బీచ్ వాలీబాల్ వంటి వినూత్న క్రీడలు యువతను ఉత్సాహానికి గురిచేస్తున్నాయి. సముద్రపు ఒడ్డు వద్ద అలల మధ్య నిర్వహిస్తున్న ఈ పోటీలు భిన్నమైన అనుభూతిని కలిగిస్తున్నాయి. 23 రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులు ఈ ఉత్సవంలో మొత్తం 23 రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఆటగాళ్లు, క్రీడా అభిమానం ఉన్న వారు భారీగా తరలివచ్చి బీచ్ ఫెస్టివల్‌కి ప్రత్యేక ఆకర్షణగా మారారు. ఈ వేడుక రాష్ట్రానికి క్రీడా పర్యాటకంగా ప్రాచుర్యం కల్పించేలా మారింది. స్థానిక ప్రజలు, పర్యాటకులు ఈ కార్యక్రమాన్ని ఆస్వాదిస్తూ భాగస్వాములవుతున్నారు. రాబోయే రోజుల్లో ఫెడరేషన్ గేమ్స్, నిర్వహించేందుకు తాము ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు కలిగిన క్రీడా మైదానం నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. మచిలీ పట్నం తరచుగా క్రీడా పోటీలకు వేదిక కావడంతో, ఈ ప్రాంతం క్రీడా రంగంలో గుర్తింపు పొందుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు. క్రీడా రంగంలో గుర్తింపు పొందుతుందనే నమ్మకం వ్యక్తం భాగస్వాముల వుతున్నారు. రాబోయే రోజుల్లో ఫెడరేషన్ గేమ్స్, నేషనల్ గేమ్స్ ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో మచిలీ పట్నంలో ఫెడరేషన్ గేమ్స్, తీసుకుంటామని చెప్పారు. మచిలీపట్నం తరచుగా క్రీడా పోటీలకు వేదిక కావడంతో, ఈ ప్రాంతం క్రీడా రంగంలో గుర్తింపు పొందుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు. భాగస్వాములవుతున్నారు

# రేపు తెలంగాణ మంత్రివర్గ విస్తరణ..?



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయానికి డిసైడ్ అయ్యింది. మంత్రివర్గ విస్తరణ కు సంబంధించి కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. దీంతో రేపు మంత్రివర్గ విస్తరణ జరగనున్న అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం పదవిలో ఉన్న మంత్రులతో పాటు కొత్త నేతలకు కూడా మంత్రి పదవులు ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు భావిస్తున్నారు. కొత్తగా ముగ్గురికి లేదా నలుగురికి ఛాన్స్ ఈ విస్తరణలో కొత్తగా ముగ్గురు లేదా నలుగురికి చోటు దక్కే అవకాశం ఉందని వర్గాల సమాచారం. పార్టీలోని అనేక మంది సీనియర్ నాయకులు మంత్రి పదవుల కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో, సామాజిక సమతుల్యతకు ప్రాధాన్యత ఇస్తూ ఎంపిక ప్రక్రియ కొనసాగుతున్నట్లు సమాచారం. వివిధ జిల్లాలకు ప్రాతినిధ్యం కల్పించేందుకు పార్టీ వ్యూహాత్మకంగా నిర్ణయాలు తీసుకుంటున్నదని తెలుస్తోంది. కొత్త మంత్రులెవరా అనేదానిపై ఉత్కంఠ ఇవాళ సాయంత్రం రాజ్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. కొత్త మంత్రుల పేర్లు ఖరారు కావడంతో ఉత్సుకత నెలకొంది. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ హైకమాండ్ మధ్య ఈ అంశంపై పలు దఫాల చర్చలు జరిగినట్లు తెలిసింది. కాబినెట్ విస్తరణతో పరిపాలన మరింత వేగంగా సాగుతుందని కాంగ్రెస్ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం కన్నుమూత

తెలుగు దేశం పార్టీ

టీడీపీ పార్టీ సీనియర్ నాయకుడిగా, మాజీ ఎమ్మెల్యేగా సేవ లందించిన పల్లా సింహాచలం (93) ఇకలేరు. కొంత కాలంగా అనారోగ్యం తో బాధపడుతున్న ఆయన ఈరోజు తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో టీడీపీ వర్గాలు విషాదంలో మునిగిపోయాయి. పల్లా సింహాచలం, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ తండ్రిగా రాజకీయాల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి. ప్రజల మన్ననలు పొందిన నేత సింహాచలం 1994లో విశాఖపట్నం2 నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి సేవలందించారు. తన పదవీకాలంలో నియోజకవర్గ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన ఆయన, ప్రజల మన్ననలు పొందారు. మౌలిక సదుపాయాల అభివృద్ధికి, సామాజిక సేవలకు ప్రాధాన్యం ఇచ్చిన నాయకుడిగా గుర్తింపు పొందారు. విశాఖలో ఆయన వేసిన అభివృద్ధి పునాదులు ఇప్పటికీ ప్రజల గుర్తుల్లో ఉన్నాయి. పార్టీ నేతలు సంతాపం పల్లా సింహాచలం మృతిపై టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతా తెలిపారు. పార్టీకి, కుటుంబానికి తీరని లోటుగా పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే ధైర్యం కలగాలని ప్రార్థించారు. పలువురు పార్టీ నేతలు, అభిమానులు సింహాచలం నివాసానికి చేరుకొని నివాళులు అర్పిస్తున్నారు.